దేవుడే ఇచ్చాడు... వీది ఒకటి....

దేవుడే ఇచ్చాడు. వీది ఒకటి.. ఇక ఉరేల.. సొంత ఇల్లేలా... ఇక ఉరేల సొంత ఇల్లేల ఓ చెల్లెలా...

ఏల ఈ స్వార్ధం ఏది పరమార్ధం... ఏల... ఈ స్వార్ధం ఏది పరమార్ధం...

నన్నడిగి తలితండ్రి కన్నారా....... ఆఅఆఅఆ......

నన్నడిగి తలితండ్రి కన్నారా.. నా పిల్లలే నన్నడిగి పుట్టారా.....

పాపం పుణ్యం నాదికాదే... పోపే పిచ్చమ్మ... నారు పోసి నీరు పోసే నాదుడు వాడమ్మ....

ఏది నీది.. ఏది నాది... ఈ వేదాలు వుత్త వాదాలె ఓ చెల్లెలా...

ఏల ఈ స్వార్ధం ఏది పరమార్ధం...

దేవుడే ఇచ్చాడు... వీది ఒకటి.... దేవుడే.... ఇచ్చాడు వీది ఒకటి....

సిలలేని గుడికేల నైవేద్యం... ఈ కలలోని సిరికేల ఈ సంబరం...

ముళ్ళ చెట్టుకు చుట్టూ కంచే ఎందుకు పిచ్చమ్మ... కళ్ళులేని కబోది చేతి దీపం నీవమ్మ...

తొలుత ఇల్లు తుదకు మన్ను ఈ బ్రతుకెంత దాని విలువెంత.. ఓ చెల్లెలా...

ఏల ఈ స్వార్ధం ఏది పరమార్ధం...

తెలిసేట్లు చెప్పేది సిద్దాంతం... అది తెలియకపోతేనే వేదాంతం...

మన్నులోనా మాణిక్యాన్ని వెతికే వెర్రెమ్మ... నిన్ను నువ్వే తెలుసుకుంటే చాలును పోవమ్మా...

ఏది సత్యం.. ఏది నిత్యం.. ఈ మమకారం.. ఒట్టి అహంకారం... ఓ చెల్లెలా...

ఏల ఈ స్వార్ధం ఏది పరమార్ధం...

దేవుడే ఇచ్చాడు... వీది ఒకటి.... దేవుడే.... ఇచ్చాడు వీది ఒకటి....

www.telugulyrics.org